అశ్వలక్షణసారము

ఇది

మనుమంచిభట్టు విరచితము.

పబ్లిషరు:

కొండపల్లి వీరవెంకయ్య

బుక్ సెల్లరు, రాజమండ్రి.

రెండవకూర్పు 1000 ప్రతులు.

కాకినాడ.

కాకినాడముద్రాక్షరశాలయందు

ముద్రింపబడెను.

1929.

[వెల 1—0—0.

పీఠిక


భాషాభిమానులారా !

ఈగ్రంథరాజమును బహువ్యయప్రయాసలకోర్చి గౌతమీ పుస్తక భాండాగారము నందలి తాటియాకు పుస్తకమునుండి యెత్తి వ్రాసితిని. ఇద్దానిని భైరవాచార్య పుత్రుడగు మనుమంచిభట్టను కవి రచించియుండెను. ఈతడు గ్రంథములో నొకచోట దాను హోత్రుడుచే మున్ను రచింపబడిన దాని నాంధ్రీకరించినట్లు జెప్పి యున్నాడు. (ప్రథమాంకురము 2 పద్యము) ఈతడీ గ్రంథము సాళువకంపభూపాలునకు అంకితమొనంగెను. వీరి కాలమును నిర్ణయించుటకు తగిన యాధారములు లభించుట లేదు. నాయల్పబుద్ధికి తగినట్లుగ వివరణమును వ్రాసి స్ఫురింపలేదు. కొన్ని పద్యములు బడి యుండునని దోచుచున్నది.

పాఠకులు నాప్రమాద జనితదోషముల మన్నించి పూర్వకవి యగు మనుమంచిభట్టుపై నాదరముంచి యభిమానింతురు

వాడ,
.17.

ఇట్లు,
మద్దూరి శ్రీరామమూర్తి.



శ్రీరస్తు.

అశ్వలక్షణసారము.

ప్రథమాంకురము.

శ్రీరమణీముఖపద్మ
స్మేరస్మితమధుకరా [illegible]
దారబలిమదవిహార
న్యాయము కృతిపతికి [illegible]

అనఘుడు శాలిహోత్రుడను మాన్యుడొకండు [illegible]
యుడు పశులక్షణంబులు [illegible]
వెలయనవెల్లవారలకు [illegible]
వినికానియాడ దానగుణ [illegible]

హయలక్షణవేత్తయగు శాలిహోత్రుని [illegible]
అశ్వలక్షణములను [illegible]
సర్వజనులకు దెలియునట్లుగను [illegible]
గను జెప్పెదను. ఆసి కృతికర్త [illegible]
యున్నాడు. ఈగ్రంథము [illegible]
బడినది.

క. జలనిధిమథనావసరమున
జలజభవుని మేని పద్మ [illegible]

ష్పుల సంగమమున బావకా
వలె హరులు పుట్టె గన్న । వసుధాధీశా !

దేవదానవులు సుశక్రోలకై పాలసముద్రమును మందరపర్వత
ముచే తరుచుచున్నప్పుడు బ్రహ్మదేవునియొక్క స్వేతబిందువులు గా
ష్పులతో గలసెను. అప్పుడు హయము లుద్భవమందెను.

సీ. తొలుతదంతంబులు । తోచిన నొకనెల
నెలలు రెండగునవి । * నెరసి నిగుడ
నడిమిదంతములుగా । నగనైన మూణ్ణెల్లు
యవి వెసగూడంగ । నైదు నెలలు
కడపదంతంబులు । వొడమ నెన్మిదినెల
యవిగూడ తొమ్మిది । యయ్యె నెలలు
దశనంబు లూడను । విశదమైనను నేడు
యేండ్లు రెండగునవి । ఎర్రనైన
మొదటిరెండును బదిగూడ । మూడు యేండ్లు
నడిమి రెండును పదిగూడ । నాలుగేండ్లు
అవిటు రెండును బదిగూడ । నైదుయేండ్లు
యరయహరులకు గన్నదం ।౯డాధినాధ.

* బలసి నిగుడ అనిపాఠాంతరము. యవి లెస్సగుటయే
మ నైదునెలలు పా.

ముందరిదంతములు బొడసూపిన గుర్రముయొక్క ప్రాయ
మొగనెల—ఆముందరి రెండుదంతములును బలసినవై పొడవైనయెడ
ల రెండునెలలు గుర్రమగును. మధ్యదంతములు గాన్పించిన మూడు
మాసములు— అవి స్ఫుటమైన వైనచో నాల్గునెలలు మిగిలినదంత
ములు వచ్చిన గుర్రముయొక్క ప్రాయము మెనిమిదినెలలు. అరుదంత

ములు విశదములైయున్న యేడు నెలలగును. ఆదంతము తెరసినయినె రెండేండ్లు అన్నిపండ్లును గలియుట కయిదేండ్లుపట్టును.

కం. దంతముల తెలుపుచిత్త
-స్థాంతియు కన్నులమెఱుంగు । జవసత్వములన్
సంతతమును దక్షతయును
కాంతియు నైదేండ్లఘోట । కంబునకలవున్. ౫

దంతములు తెల్లనగుట- స్థిరచిత్తముకలుగుట- కన్నులలోని మెఱుగతిశయించుట- బలము- పనిచేయునేర్పును శరీరమునందలి తేజస్సునుగల తురగముయొక్క వయస్సు అయిదు వత్సరములు.

కం. ఇది విచారించుటయును
విదితంబుగ నశ్వములకు । విశవ్యంజనముల్
మొదలుకొని వరుస జెప్పెద
సదమలగుణయూథ కన్న । జగతీనాథా! 6

పైన చెప్పబడిన విషయముల నిరూపించుటయును, వ్యంజనముల క్రమంబును యొకటొకటిగా జెప్పెదను.

ఉ. నల్లని రేఖ కృష్ణహరి । ణంబును వర్ణవిభాతి శుక్లమున్
తెల్లని కాచగాజుపగిదిన్ జనుపక్షికయాగ యుల్లుకో
భిల్లను శంఖచంద్రగతి । బెద్దయుగ్రొంతలులూఖలంబకన్
బెల్లుగ సూడుటంబడుట । బేర్కొనతొమ్మిది వ్యంజనాలగున్. 7

చూడుము. మూడవయాశ్వాసము. కృష్ణవ్యంజనము, శుక్లము హారిణవ్యంజనము, మక్షిక, శంఖడులూఖలము చలనవ్యంజనము, పతస వ్యంజనము, కాంచవ్యంజనము.

కం. నెట్టున మొదలిరదంబులు
బుట్టిన నొకయేడునడిమి । పళ్ళును నొనరన్

బుట్టిన రెండేడు గుఱుకుద
బుట్టిన మూడేండ్లయిట్లు । పరువడిఁ బదచుకా. 8

మొదలిరదనములు తోచినయెడల నొకసంవత్సరమును, మధ్యమంబున బుట్టిన రెండేండ్లును, వెనుకటి రెండుదంతములును బుట్టిన మూడేండ్లను యుండును.

కం. తొలివ్యంజనంబులు । బుట్టునపుడు
నలుబదియైదేండ్లు । యిందులోన
తొలుత నైదేండ్లుగూడ । తురగమునకు
నరయఁగ ముప్పదిరెండేండ్లు । నాయువయ్యె. 9

పైన చెప్పబడిన తొమ్మిదివ్యంజనములను గడచుటకు యిరవదియేడు వత్సరములగును. ఆయిరువదేడు వత్సరములును [illegible]డులును కలసి గుఱ్ఱమునకు ముప్పదిరెండు వత్సరములు పూర్ణాయువయ్యెను.

10. గ్రంథపాఠము యితరప్రతులలో నున్నదేమో తెలియదు.

క. ఉరమున సుడిరంధ్రంబుల
శిరమున రంధ్రంబులందు । జెలువుగ రెండే
సరయఁగ కుదుటను మూతిని
బరువడి యొకటొకటియున్న । పదిభృవులయ్యెన్. 11

సులభసాధ్యము. గుఱ్ఱమునకు తప్పక పదిసుడులుండవలయును.

కం. ధృవులుపది యశ్వజాతికి
నవితక్కువయైన తురగ । మల్పాయువగున్
సవరించు పతికరిష్టము
సవరించరు గాన బుధులు । సహింపరుగా. 12

ధృవులు పది యుండవలయును. పదికంటె తక్కువయైనయెడల నాయశ్వము అల్పజీవియగును. ఇంతియేగాక ఆగుఱ్ఱముయొక్క

యజమానునకు గూడ కీడుగల్గును. అందువలన హయశాస్త్రజ్ఞు లెవ్వరును యట్టిగుర్రమును కొనరు.

క. మస్తకహీనము బహుదుర
వస్థంబడి చచ్చు నైదు వర్షంబులలో
స్వస్తపడని నిలిచెనేనియు
మస్తకమును దుంచు పతిని మర్త్యులచేతన్. 13

ఛిన్నమస్తకము (తల) గలిగియున్న గుర్రము పెక్కు చిక్కులకు లోనై యైదువత్సరములలోపలనే మరణించును. అట్లు మరణించకయున్న హయము తన్ను పాలించువానియొక్క మస్తకమును యితరులచే దుంపజేయును.

చం. స్థిరముగరోచమానమును దేవమణిందగ గూడియున్న యా
తురగము పూర్వభాగ గత దోషములన్నియు ద్రుంచి నిక్కముం
బరగినయట్లు మేఘవిక పశ్చిమభాగము దోషగామునన్
బోరిబోరి దుంచు మాడ్కి మరి భూవర కద్దువ దగ్గనెన్నగన్. 14

మెడమీదనుండునట్టి జూలునందు సుడియును దేవమణియను సుడియును గల తురంగము యితరదోషములను బోగొట్టి సుఖంబుల నొసంగును.

క. చుంచున కేశాంతంబుల
వంచితముగ నెలవులందు నావర్తములన్
మెంచలరదాల్చు హయములు
పంచాయుధ జనక శుభము పతికొనరించున్. 15

ముట్టెయందును, కేశాంతమునందును, నెలవుయందును, (నోటికిరుప్రక్కలనుండు మూలలందును) సుళ్ళుగలిగిన హయము తన్ను పరిపాలించు యజమానునకు శుభమునిచ్చును.

క. బాహువులను సుళ్ళుగలిగిన
బాహావర్తంబులనగ । బరిభులకు నెప్పుడున్
బాహులనుదోమగు దోడవులు
యాహవమున జయమునొసగు । నరిబలభేదీ. 16

ముందరకాళ్ళ సుళ్ళుగలిగియున్న తురగము బాహావర్తతురంగమనబడును. దానిని పాలించు యధికారి యుద్ధములందు జయలక్ష్మిచే వరింపబడును.

సీ. ఇప్పుడు జెప్పిన । ముప్పదిరెంటిలో
నుత్తమావర్తంబు । నుండు నెడల
నిటలతటంబున । నిశ్శ్రేణి తేజితాగ్ని
బాతురంతికము పరి । ఖ్యాతి మెఱయు

* * * * *

రోచమానంబుగదియు । రోమజముల
చాలు గుఱ్ఱమునకుగల్గి । చాలమేలు
తొలుత పదిసుళ్ళుకూడంగ । నలుబదేను
మేలు చాతుర్యభోజ ల । క్ష్మీశనూజ. 17

సీ. ముందరికాళ్లను । మోకాళ్ళజంఘల
విడిపల్లనుణుగుల । మడుగులందు
తొలగులబిరుసున । తొడలందునగుల
నటక్రిందిపిక్కల । యండములను
కాశదేశంబున । గుదమునపక్కల
బొడ్డున వీపున । బొమలమీద
కుత్తుకకన్నుల । కొలకుల రెప్పల
కర్ణమూలములను । కటములందు

అశ్వలక్షణసారము.

చండమున ముక్కుజమరుల । క్రిందిపెదవి
జెక్కులను మూతిమీదను । జెవులతుదల
కన్నుగవనాసికమునకు । గలిగియున్న
సున్నసుళ్ళొప్పు నిన్నియు । గన్నభూప.

ముందరికాళ్ళయందునను, మోకాళ్ళయందునను [illegible] యుచోట్లను మణుగులందును పిరుదునందునను [illegible] అడుగులయందును పిక్కలయందును అండములయందును [illegible] మునను బొడ్డునను వీపుమీదను కనుబొమలమీదను [illegible] మను రెప్పలందును చెవిమూలములందు గండభాగమునందును [illegible] ళ్ళుండదగు సులభసాధ్యము.

క. కకుదంబున హల్లకమున
ద్రికమునసందులను సుళ్ళు । దిరమైయున్నన్
బ్రికటితదోషం బగునిది
నకులాదుల మతముదండ । నాయకతిలకా. 19

మూపుమీదను హల్లకమునను గుదస్థానమునందును చంకల యందును సుళ్ళుగలిగిన వాజి దోషయుతమగును.

గీ. జలజకులిశకలశ । చామరతోమర
చక్రముసలముకుర । శంఖచంద్ర
మణిసితానఖడ్గ । మచ్చాంకుశాదులు
గతులబొల్లుమేలు । గన్నృపతి. 20

పద్మము కులిశము చెంబు చామరము తోమరము చక్రము ముసలము రోకలి ముకురము (ముగ్గ) శంఖము చంద్రుడు [illegible] ఖడ్గము అంకుశమమున్నగువానివలె నుండు [illegible] మంచిది.

గీ. శూలపాశనిగళ । నీలపీతారుణ
గతులబొల్లుగీడు । గడిమదలను
క్రిందిపెదవి జమర । రుజలందునెడతెగి
యున్న పుండ్రరేఖ । యొప్పదండ్రు. 21

శూలము పాశము నిగళము (శృంఖలు-అరదండములు.) నీలివన్నె పచ్చనివన్నెగల బొల్లులుండరాదు. అందువలన కీడుసంభవించును. తలయందును క్రిందిపెదవియందును ముక్కుజెమరలందును బొల్లియుండరాదు.

సీ. దంతాధికంబును । దంతకనమును హీ
రాళియైనను వికరాళియైన
బిల్లికన్నులునేక । పింగళియును నొంటి
బీజంబులెమ్మ్రను । బిల్లిచెవియు
దినమునబుట్టిన । గవయుద్భవిల్లిన
జనుబొట్టుకరగుఱ్ఱ । మునకునున్న
కృష్ణతాలువలు మి । క్కిలియైన గోరిజలు
నల్లనైకడు పెల్ల । వెల్లనైన

* * * * * *

అట్టిహయముల సాలల । గట్టజనదు
మల్లయామాత్య పుత్ర నిర్మలచరిత్ర
అహితహృద్భల్ల రాయసా । హాత్తిమల్ల. 22

ఎక్కువదంతములు తక్కువదంతములు గలిగిన గుర్రమును కరాళివికరాళిని (వీనియర్థముముందు వివరరింపబడును.) పిల్లిగండ్లు కలదియు యేకపింగళి (ఒకకన్నుదృష్టి) ఒకబీజముకలది పిల్లిచెవులు రెండుపిల్లల నీను గుర్రము నల్లని తాలువలుకలది- పెద్దపెద్దగిట్టలు గలది- మున్నగు దోషంబులుగల గుర్రములను పెంచకూడదు.

కరాళి=భయంకరమైనది.

వికరాళి=భయంకరమైనదానికి వ్యతిరేకము.

గీ. మూడుకాళ్లును గల్గిన । మునలి మొగ్గ-
పదమునిలుపైన నడివిప । పాదియగుచు
సన్నమగుచున్న దోషంబు । లన్నియైన
నుదుట బొల్లుంట మేలున । న్మునిభాషితంబు.

మూడుగాళ్ళను తెల్లుపైన బొల్లియుండి నాలుగవపాదము నలుపైనయెడల వాగురిము విషపాదియగును. కాళ్ళు సన్నమైన యెడల దోషముల నన్నిటినని బోకార్చును.

క. మెఱుగారి కాళ్ళు మేనును
నెరివిరిసిన తమ్మిమాడ్కి । నెమ్మొగమున గొ-
మ్మెరుగుల దెగడెడి కన్నులుం
నెరివాలము గలుగు హయులు । నివి సౌభాగ్యంబులు.

మెఱుగెక్కియున్న శరీరమును, నగము విడిచిన పద్మమువలె నుండు నెమ్మొగమును, కాంతివంతములైన కన్నులును పొడవైన వాలమును గలహయములు శుభము చేకూర్చును.

క. ఛాయావిహీనమైనను
వాయసఖరగృధ్రముఖ్య । స్వరమైనను ప్రే-
వ్యాయుపదగదితవదనము చి
రాయువు గలుగవని విను । మ్మత్తి హయులకున్.

కాంతివిహీనమైనను కాకి గాడిద గ్రద్దమొదలగువాని స్వరము బోలిన స్వరముగల తురంగములు చిరాయువులుగ నుండవని పెద్దలమతము.

క. పరగిన మొగమును నాలుగు
చరణంబులు తెలుపుగలుగ । జయమొసగును -

శ్వరునకు నత్తురగంబిల
ఖరకరనిభ తేజపంచ । కల్యాణియగున్. 26

నాలుగుకాళ్ళును తెలుపుగలిగియున్న హయము పంచకల్యాణియనందగును. అయ్యది రౌతునకు సర్వదాజయము కలిగించును.

క. నాలుగుకాళ్లుం గొనచెవి
వాలమువదనము విశాల । వక్షము తెల్పై
కాలినది యష్టమంగళి
నలినపతియేలు ధరణి । నలినపతులన్. 27

నాలుగుకాళ్లును- చెవులయొక్క- కొనలును- , తోకయును ముఖమును విశాలమైన వక్షస్థలమును తెల్లనివైయున్నయెడల నాగుర్రమును యష్టమంగళియందురు. ఆగుర్రమును పాలించువాడు ధరణీపతుల నేలును.

క. హేషారవంబు గజగళ
ఘోషానకపయోధి । ఘోషణభేరీ
ఘోషణదిక్కరి బృంహిత
ఘోషణగతి నుండవలయు । ఘోటకములకున్. 28

గుర్రములయొక్క- ధ్వనినిగూర్చి చెప్పుచున్నాడు. సులభసాధ్యము.

క. తొల్లిశతాయువు హరులకు
ఎల్లను దుర్జనులమోవ । నేహ్యాంబవితా
రొల్లకముప్పది రెండే
ళ్లల్లన తురగములునడనె । నమరులచేతన్. 29

పూర్వము బ్రహ్మ- గుర్రములు దుర్జనులగువారిని గూడ మోయుచుండుట జూచి విచారపడి వాని యాయుఃప్రమాణమును ముప్పదిరెండుసంవత్సరములుగా నేర్పరచెను.

క. వన్నెసుధాధవళంబై
చెన్నారగ నల్లనైన ॥ చెవికల్గినయా
సన్నతతురగము యీభువి
గన్నయధరణీశనామ ॥ కర్ణాంకమగున్. 30

తెల్లనిశరీరముగలదై నల్లనైనటువంటి చెవిగలిగిన యశ్వము
ను కర్ణాంకమందురు.

చ. హారియని నర్కబింబునిశు ॥ కాంగుని గొంగుని ...
తరగినికత్తలాని భ్రమ ॥ దంబున నెక్కెడిచోట ...
సురపతి కృష్ణవహ్నిశివ ॥ సూర్యపితామహవాయు ...
వరుసదలంచి మొక్కినది ॥ వారకదైవత ...

హారి, అర్కబింబము, శుకాంగు, కొంగ ...
కత్తలాని ఈపేర్లు గలిగిన గుఱ్ఱముల నెక్కునప్పుడు ...
అగ్నిని- శివుని సూర్యుని బ్రహ్మను వాయు, చంద్రుని ...
నమస్కరించి ఎక్కవలయును.

క. నీలిని నలగని శోణిని
నీలోత్పలహయముబన్ని ॥ నృపులెక్కునచో
మేలుగనదియును త్వష్ట్రిల
కీలినివాయువుదలంప ॥ గెలుపగుబోరన్. 32

నీలి నలగ శోణి నీలోత్పలము ఈనాలుగు ... గుఱ్ఱము
లు నెక్కునప్పుడు అగ్నిని వాయుదేవుని దలంచికొనిన ...
కూరును.

క. చతురమగు నొసలవాలుగు
వితతముగా నశ్వములకు ॥ వెలసినధృవులన్
మతిదలంప మేలునిచ్చును
పదునాలుగుదేశములకు ॥ బట్టముగట్టున్. 33

గుర్రముయొక్క నొసటను చతురాకారముగ నాలుగుధృవ్వ లున్న యెడల నాగుర్రము తన్నేలినవానిని పదునాలుగు దేశములకు పట్టభద్రుని చేయును.

క. పట్టముకిర్యఫాలంబున
వెట్టణముసుళ్ళుమూడు ॥ నేర్పడియున్నన్
గట్టుము హాయమును శాలను
సృష్టికిపతియతఁడునువ్వో ॥ స్థిరమతిదలపన్. 34

పటశాలవలె నుదిటిపై మూడుసుళ్లుగలిగిన యా తురగమును శాలలోనికిఁ జేర్చుము. ఆగుర్రము నేలినవాడు బ్రహ్మతో సమానుఁడగును.

క. ఒండొంటి మీద దొంతిని
రెండునమూడైనధృవ్వులు ॥ రుజలైయున్నన్
గండతనిజముగ నిలువుము
భండనమున నశ్వమిచ్చు ॥ బతికిజయములన్. 35

సులభసాధ్యము.

క. నిటలమున దొంతివలసయు
పటుతరముగ సుళ్ళుమూడు ॥ ప్రభవించినచో
నిటలాక్షు డడ్డగించిన
చెటులతననిలోనవైరి ॥ శిరమునుద్రుంచున్. 36

సులభసాధ్యము.

క. మిక్కిలిదోరణములకిర్య
జక్కగరోమజయములశ్వ ॥ సంఘము నుదుటన్
నిక్కముగల్గిన శుభమా
ఎక్కుము రణరంగభీమ ॥ యెంతయు బ్రీతిన్. 37

అధికముగా సుళ్లుద్వారణమువలె, నున్నయెడల శుభదాయక
మగును-దానిని యధిరోహించు యజమానునకు శుభము చేకూరును.

క. తురగంబునొసలిమీదను
మరికింపగ రెండుధృవులు ॥ ప్రభునకుశుభమా
నరసుతవిలువగవలయును
ధరణీశ్వర కాంతనృపతి ॥ దానవినోదీ. 38

గుర్రము యొక్క నొసటను రెండుధృవులుగలిగినయెడల తన్నె
క్కినవానికిశుభము చేకూర్చును.

క. కుత్తుకసుడిగల తురగము
చిత్తజనిభుడైననేమి ॥ సిద్ధముదలపన్
ఉత్తమపురుషులు విలువదు
నిత్యంబునుజూపజమని ॥ విలయము కేగున్. 39

సులభసాధ్యము. కుత్తుకమీద సుడియుండరాదు.

క. ఉభయగళములకు నెల్లను
నభిముఖముగ ధృవులుగల్గు ॥ నశ్వమువిలువన్
శుభమగుకంఠాభరణము
ప్రభుసుతభీమాంబపుత్రి ॥ పరమపవిత్రా. 40

గళమునకు రెండుప్రక్కలనుగాని యెదుటనుగాని సుళ్ళుగలతు
రగము పొనవలయును. అట్టిగుర్రము శుభముచేయు.

క. మేలుగ గళంబుక్రిందను
నాలుగుయంగుళముల రెట్టి ॥ నగు సుడియున్నన్
యేలుమది దేవమణియని
బాలార్కసమాన తేజ ॥ బంధునిధానా. 41

సులభసాధ్యము. గళముక్రింద ఎనిమిదంగుళములకు క్రింద సు
డియున్న యది దేవమణియను సుడియగును దానినేలవలయును.

క. దేవమణి క్రిందసుడియును
భావింపఁగ రోచమాన ॥ మగునని ధాత్రిన్
భావజసన్నిభ విబుప్రము
భూవనితాప్రియుడ కన్న ॥ భూపలలామా! 42

దేవమణి క్రిందగానున్న సుడిని రోచమానమందురు. అట్టిగు
ర్రమును భద్రాయము, తప్పక కొనవలయును.

గీ. రోచమానంబుక్రిందని ॥ రూఢమగుచు
నమరసుడి జెర్రిప్రాఁకిన ॥ నట్టిరేఖ
పేరుహారికిజూడ ॥ ధారుణిలోశత
పాదియనిరి యశ్వ ॥ భావవిదులు. 43

రోచమానముక్రింద జెర్రివలె గొన్నిటిసుడి యుండును అశ్వ
గుర్రమును శతపదియందురు.

క. బాహులవక్షస్థలముల
నూహింపగ ధృవులుగలుగ ॥ నుచితము విలువన్
ఆహవభీముడపాత్రత
దేహీజనకల్ప భోజ ॥ దినకరతేజా. 44

ముందరి కాళ్ళమీదను వక్షస్థలంబునను ధృవులుగలిగియు
న్న యశ్వమును గొనవచ్చును.

సీ. త్రికమున వీపున ॥ కకుదాంగకములను
భృకుటిపై నాసాగ్ర ॥ పుటముమీద
హృదయమునను నాభి ॥ యుదరముకుత్తుక
చెక్కునముక్కున ॥ ప్రక్కలందు
గుదమునవిత్తుల ॥ కోశముమెడలపై
నేత్రాలవాలుగు ॥ గోత్రములను

మస్తకమధ్యము । మానుగాకటముల్కన్
నేకవింశతి ధృవు । లెఱుగజనులు
యిట్టిదోషంపుహాయములు । గట్టదగదు
గట్టినంతనె చెట్టలు । బుట్టుచుండు
బుధజనస్తోత్రసద్గుణ । పూర్ణగాత్ర
వంశకులదీప శ్రీకన్న । వసుమతీశ. 45

కం. అనయవములందు నెడలక
శ్రీవులుండగ వలయుమరియు । తురగంబులకున్
దివిరియొండొంటి వెడలక
సుచారుడనామతంబు । సుభగమనోజా. 46

గుఱ్ఱముయొక్క యవయవములందు తప్పక సుడియుండవలయును. ఆసుళ్ళువిచ్ఛిన్నముగాక యుండవలయును. ఒకొక్కటిసుడి రెండవదానిని తాకి దానిని వికలముగునట్లు చేయకుండవలయును. అని మనుమంచిభట్టు తనయభిప్రాయము జెప్పెను.

క. మిక్కిలి నశుభములైనను
దక్కువ శుభధృవులుగల్గ । దగదెక్కంగా
ఎక్కుమురుజులకు శుభములు
మిక్కిలి గలుగంగజూచి । మృగపతిశౌర్యా. 47

అశుభసూచికంబులగు సుళ్ళధికముగను శుభసూచికంబులగు సుళ్ళు స్వల్పముగనుయున్న యశ్వమును గొనదగదు. శుభసూచకము లధికముగానున్న పరిశీలించి దాని నెక్కవలయును.

క. కలియుగమున తురగములకు
నలలితముగ బాహుయుగము । సన్నములైనన్
బిలువుము తురగముశుభమని
యిలతలమున కొంకణపతి । యిభరిపుశౌర్యా. 48

గుర్రములవలె జుట్టుదట్టి కాళ్లు సన్నములై యుండుట మేలు.

క. వాలంబు బాహుజంఘల
మేలుగ కంఠాననంబు మేదిని మీఁదన్
ఘ్రాణము కర్ణములు పొడవయిన
జాలగ దీర్ఘంబు లైన జవమానియగున్. 40

తోఁకయు కాళ్లును జంఘలును కంఠమును ముఖమును చెవులు పొడవయినను మిక్కిలి పొడవైనయాతురగము మిక్కిలి జవసత్వములుగలదై యగును.

క. బాహుజంఘలమధ్యము
హీనసతి నెరుగుముఖము వాలము జెవులున్
నూహింప కురుచలైనను
ఆహానధీమండ సత్వ మధికము సుమ్మీ. 50

కాళ్లును జంఘలును మధ్యభాగము (కటిప్రదేశము) ముఖము, తోఁకయు జెవులును కురుచలైయున్న యశ్వము వేగముగా పోవునది గాకున్నను బలముకలది యగును.

క. ముష్కములు కురుచలైకడు
శుష్కంబులునైన జూచి సుజనుడవిలువన్
నిష్కముల లెక్కసేయక
దుష్కరములఁబొందడెంత దూరంబైనన్. 51

ముష్కములు (వృషణములు) కురుచగలిగి ఎండిపోయినట్లున్న గొడ్ల యోగ్యములు ఖర్చు పడునని లెక్కసేయక తప్పక కొనవలయును. ఎంతధనము వెచ్చించినను నష్టములేదు.

క. పలువరుసనేమ దంతాలు
కలిగిన జవసత్వహీన కాంతివిహీనన్

విలువ వరుసతులకు నెక్కుడు
కులజలనిధిపూర్ణసోమ ! కుసుమరఘునిధీ!

ఏను దంతములు గలదానిని బలము ...
తెలేనిదానిని భూపతులెక్కకూడదని చెప్పబడెను.

కం॥ బలువై కొలది వెన్నును
వలువగుమధ్యంబు నిడుద ! ...
వెలయగ వట్రువలైనను
... యెడ ...

బలమైనవట్రియు ...
సమధ్యమును- పొడుగు పొట్టి ...
...

కం॥ బడుగుచో తేజిమూపము
...
కనువర్ధి విలువవలయును
కలియుగమున సిరి ...
ఆదుగుర్రము ముఖ ...
కము తప్పక విలువవలయును

కం॥ వదనంబున భూరి ...
నివితంబుగ దెల్లనైన ! ...
కదనమున నెక్కనతనికి
నెదురారిపుఘోటకము ! ...

ముఖమును- అంఘ్రులును- భూరి ...
యశ్వమును గొనుము. దాని నెక్కిన ...
లు యేనుగులు సులభసాధ్యములు.

కం॥ భూపాలయుపరగాత్రము
నేపారగ దెల్లనైన ॥ నెక్కుముహాయమున్
యేపైవిలువగ వలయును
యేపొందును లచ్చిమిగుల ॥ వినయగుణాఢ్యా. ౫౬

కంఠముయొక్క క్రిందిభాగముగాని మీదిభాగముగాని తెల్లనైన గుఱ్ఱమును నధిరోహించుము. అట్టిహయమును గొనినవానిగృహంబును నైశ్వర్యములు సర్వదా నిలచియుండును.

గీ॥ నొసలజుక్క లేక ॥ శశికాంతి నొకకాల
మూడుకాళ్లుగలుగు ॥ మొసలియండ్రు
దీనివిలువవలదు ॥ మానవులకు
వంశదీప కన్న ॥ వసుమతీశ. ౫౭

నొసటిమీద తెల్లని మచ్చలేకను మూడుకాళ్లను తెలుపుండి యొకకాలను తెలుపులేకున్న నాయశ్వము మొసలియందురు. దానిని గొనవలదు.

క॥ వలపలికాళ్ళును రెండును
వెలయగ సితవర్ణమైన ॥ విలువుముహాయమున్
సలలితవామాంగంబులు
వెలయగ దెలుపైన గాదు ॥ విమలవిచారా. ౫౮

వలపలికాళ్ళు రెండును తెల్లనివైనయెడల నాహయమును తప్పక గొనుము. ఎడమభాగము తెల్లనైన నాహయంబులను గొనవలదు.

కం॥ పాదములు మూడుగడగిన
భేదింపక మొసలియండ్రు ॥ పెద్దలుహయమున్
మేదినిలో జూడగ నొక
పాదంబడి గడగవిషమ ॥ పాదిదియయ్యెన్. ౫౯

మూడు పాదములు తెలుపై యొకపాదము నలుపైన మొసలి
యుండు- అటుగాక మూడునలుపై యొకటి తెలుపైన విషపాది
యని పిలువబడును.

క॥ ఎక్కగ జన దమ్మొసలిని
నిక్కంబుగ విషమపాది ౹ నిందితమయ్యేన్
ఎక్కుడు నుదుటనుహయమునకు
చక్కగ బొల్లుండెనేని ౹ సౌజన్యాబ్ధీ. 60

ఆమొసలి యని పిలువబడు తురంగమును నెక్క బోవ
కుము. అది విషపాదియగుటచే నింద్యము. నుదుటను చక్రబొల్లి
యున్న యశ్వము నెక్కుము.

క. పట్టరు గోడిగ నేక్రియు
స్పష్టిశ్వేత వెనుకపడము ౹ సితమైయున్నన్
నెట్టనమూత్రము విడినను
బుట్టును దోషంబులందు ౹ బొల్లరిలేమిన్. 61

గుర్రము యొక్క పృష్ఠభాగము వెల్లనై యున్న యెడల వా
గుర్రమును గొనరు. అధికముగ మూత్రమును విడుచు హయమును
కూడ దోషము కలుగునని తలంచి గొనసాహసింపరు.

క. పురుషాశ్వమునకు ముందట
సరసిజరిపువర్ణమైన ౹ చరణముగలుగన్
స్థిరమతి విలువగవలయును
యురుదుగమూత్రంబు దాకి ౹ యురుగుంబుజులన్. 62

మగగుర్రమునకు ముందటి భాగము సూర్యునియొక్క వర్ణ
మైనచో బుద్ధిమంతులు దాటి పోనీయరు. తప్పక స్థిరచిత్తముతో
గొందురు.

క. శ్రీజన్మసదనరాజ,
ప్రాజితయసమానవనయన ! రాజీవసఖకా
రాజులకు దుగ్ధవారధి
రాజునకుఁ గుమారకంప ! రాజునకెలమిన్. 63

షష్ఠ్యంతములనిదిగావచ్చును. పెక్కులగు మాతృకల లో నీపద్యము గానరాదు.

వ. అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన హయలక్షణవిలాసంబను కృతికి కథావిధానం బెట్టిదనిన నశ్వప్రశంసయు నావర్తలక్షణంబును దశాక్షేత్రవిభాగంబును ప్రవేశ ప్రమాణంబును వయోజ్ఞానంబును వర్ణలక్షణంబును ఛాయాలక్షణంబును గంధలక్షణంబును గతిలక్షణంబును సత్వలక్షణంబును పుండ్రలక్షణంబును సామాన్యదోష మహాదోష దోషత్రయప్రకారంబును నుత్తమాశ్వలక్షణంబును హీనలక్షణంబును చికిత్సయు లవణవిధియు ఉదకవిధియు గడ్డికవణప్రకారంబును క్రమంబున జెప్పెదనందు నశ్వప్రశంస యెట్టిదనిన. 64

అశ్వములకు సంబంధించిన వివిధములగు లక్షణముల జెప్పెదనని సూచించినాడు. సులభసాధ్యము.

ఉ. అంబుధివేష్టితావనియు ! తాజి జయంబు మహాయశఃప్రతా
పంబును నిత్యలక్ష్మియు నపారసుఖంబుల నొందునందు ధ
ర్మంబును వైభవోదయ సమగ్రముదంబులుగల్గి యొప్పువా
హంబులు చాలగల్గు వసుధాధిపుడెప్పుడు నింద్రతుల్యుడై. 65

గుర్రములధికముగా నేభూపాలునియొద్దనుండునో యాభూపాలుఁడు చతుస్సముద్రముద్రితధరావలయంబు పరిపాలించుచు యశఃపాండుఁడై లక్ష్మీయుక్తుఁడై సర్వసౌఖ్యంబుల నొందుచు నధిక వైభవము గలవాఁ డగును.

చ. అరయఁగ సర్వలక్షణ సమంచితమైన తురంగరత్నమే
వరుని గృహంబునందొక దినంబున నుండఁ దగురీతి నుండినా
పరమ పవిత్రగేహమున బాయక నిల్చు రమావధూటి శ్రీ
ధరు నురస్థలింబలె ముదంబెసలార ప్రసన్నచిత్తయై. 66

సర్వశుభలక్షణములను గల్గిన గుఱ్ఱమే మానవునియింట నొక దినంబు యున్నను-యామానవునకు యధికంబులగు ధనంబులు లభించి-స్థిరమై నిలిచియుండును.

మ. జవసత్వాన్విత వైభవావళులచే సంపూర్ణమైయుండు నే
యువనీపాలుని సైన్యమాతని సముద్యత్కీర్తి బెంపారియున్
నవవర్యంత వసుంధరావలయమున్ మానంబుతో నేలుఁ గా
త్రివ * * * * *

గ్రంథపాతముచే గడమపాదము నశించినది. అర్థముస్ఫురించుట లేదు.

చ. * * * * * *
త్రివధరణీధరేశ్వరుని దానముపాలిటి లచ్చియైమహో
త్సవములు గట్రగూర్చు రణధామములో మహారాజకోటికిన్
శివశిఖి ఘోటకంబులు విచిత్రపు దూతిక లే తలంపఁగన్. 68

గ్రంథపాతము పైపద్యముతో గలిపి పెక్కుమాత్రికలందు గలదు.

చ. దూరము బోవునప్పుడును దుర్దమశత్రునృపాలసైన్యముల్
బోరున గెల్చుచున్నపుడు బొంకముతో మృగయావినోదవి
ద్యారతి దేలునప్పుడు నరాధిప కోటికి వాజులట్లు బొం
పారజయాది కారణము లారసిచూడఁగ గల్గనేర్చునే. 69

దూరదేశముల కేగవలసివచ్చినప్పుడును-శత్రువులను జయింప బోవునప్పుడను వేటాడుటకున్న విద్యాప్రసంగముల దేలునప్పుడు

ను రాజులకు గజంగడు సహాయము నొనరించి జయము చేకూర్చును-
యిట్టి సహాయము నొనర్పదగిన వేమైన గలవా?

ఉ. వారణసేనలెన్నయిన । వాజిబలుండగు రాజుకెప్పుడున్
వైరులబోరగెల్తురని । వారణరాజులు నిక్కువంబు దు
ర్వారపు వాజియొక్కటి సివానమునం గలిగున్న జేనికిన్
వారక శంకనొందుదురు । వైరులు మున్నుగ కంపభూవరా. — 70

శా. విశ్వంబందు వసుంధరాపతులకున్ । విఖ్యాతిబీజంబులై
యశ్వంబుల్ గనునాధు కార్యములు చేయంజాలు చందంబునన్
శశ్వద్దాన సమఃపటీవిలసన । స్త్రంబేరమంబుల్ గనన్
యైశ్వర్యాత్యపదాతిలోకములు సేయంజాలునే క్రిమ్మరన్. 71

చ. కరిరథసిరభీషణ విక్కార జలగ్రహకోటిచేతను
స్తరమగు నైభూరమణ । సైన్యపయోధి నెన్నశశ్వమం
దరగిరిద్రిచ్చగాక మరి । తక్కనరీతుల ద్రిచ్చవచ్చునే
యురయు గవీకలుక్మ్మి నిల । నాథకకంపధరాతలేశ్వరా. 72

గజబలములు రథములు-పదాతులు-జంతువులతో నింపబడిన కంటకములు గర్రి తరంప శక్యమి కాకయుండు శతృరాజుల సైన్యమను పాలసముద్రమును ద్రిచ్చుటకు నశ్వమె మందర పర్వతము. అదియే లేనిచో శతృసైన్య పయోధిద్రచ్చుట యెట్లు?

మ. ధరణీమండలమెల్ల నశ్వముల చేతంజాల సిద్ధించున
ద్ధరణీమండల సిద్ధియైన వలనం । ధర్మార్థ కామంబులన్
ధరణీ పాలకమండలంబులకు హా । స్వప్రాప్తమౌ గాన య
ద్ధరణీ రాజుల లాభసంపదకు గం । ధర్వంబులే మూలముల్. 73

రాజ్యభోగములు అశ్వములచేత లభించును. రాజ్యమువలన ధర్మార్థకామమోక్షంబులను చతుర్విధ ఫలంబులు లభించును. కా

ష్ట్రప రాజుల జయమునకు-సౌఖ్యమునకు-(యిహపరసౌఖ్యమునకు)
మూలకారణము లీయశ్వములె గదా.

శా. దావానేక పరోహితంబు ధరవో । త్త్రాలంబు శాంతాపశం
పానూనద్యుతి దుర్నిరీక్షములు బా । హాసారముద్యద్విప
త్సేనా వారధి మండలంబు గరిమం । జెండాడు నుద్దండతన్
భూనాథుండు హయాధిరూఢులగుచున్ । బోరుక సమీరాకృతిన్.

చ. వరశుభలక్షణంబులను । వర్ణనకెక్కిన ఘోటకంబులన్
ధరణిపుడెక్కి పోవలయు । దజ్జగతీ పతిగోరివచ్చు నిం
పరుదున శత్రులక్ష్మి విభ । వాన్వితయై యభిసారికాకృతిన్
మురమున గంపభూరమణ । దోర్బల భీమకుమార మన్మథా. 75

క. వర్జితదుష్కృతసుకృతో
పార్జితవివిధార్థనిష్ఠ । రాహవకేళిన్
నిర్జిత శత్రుసముత్కర
మార్జితవైభవ సముఖి । తాయుత కీర్తిన్. 76

సీ. చెలగి దేవాసురా । దులకు నయ్యింద్రుడు
సామంబులను దేవ । పాతసమితి
నాత్మ భాష్యంబున । ననిల దేవుని యందు
నమృత పూరంబుల । నండములును
వాజులసృజియించి । వనజాసనుడు వాని
కన్నుల కమలారి । కమలహితుల
నాతెరసురనది । వాణి జిహ్వాకయందు
నెదనగ్ని మణుగు । నెడల దిశల
పసరునుక్కిన నంగము । నసలు నిలిపె
కాన హరులను వేల్పులు । గా దలంచి
నెమ్మి పూజించి యెక్కిన । నృపులకెచట
జయము చేకూరు గంపన । క్ష్మాతలేంద్ర. 77

మ. సుమనోవాహిని రోమరాజి జల । ధి స్తోమంబు కాంచీకళా
పము శైలంబులు చన్నుగుబ్బలు పుర । ప్రాకారముల్ తార్క్ష
రము లై యొప్పఁగ నొప్పుచున్న యుతుల । ప్రారంభ విశ్వంభరా
ప్రమదం బారఁ సుఖించు యశ్వపతియున్ । ప్రస్తావర శ్రీగతిన్.

చ. తురగము నాజినెక్కి నిజ । దోర్బల లీలలఁజూపి విద్విష
త్సరకరవాలధార దెగ । గాంచిన పుణ్యుఁడు నందగాంచు నా
త్తురగము మేనిపై గలయ । దోఁచిన రోమము లెన్ని యన్ని వ
త్సరములు నాకలోక వని । తాసుఖ ముఖ్యవిశేషసౌఖ్యముల్. 79

ఉ. నెమ్మది లోననెంతయును । నిశ్చలభక్తి చరింపరేపునే
మమ్మున సర్వలక్షణ స । మన్వితమైన హయంబు నిష్టదై
వమ్ము దిభావినే నృపతి । వందన కృత్యము లాచరించు ని
త్యమ్మును నామహీపతికి । నాయువలును నగ్గలంబగున్. 80

చ. సమవిషమాజి రంగముల । శత్రుశరంబుల దూరి పారుచో
గమిగొని ప్రేవులెల్లదెగి । కాళ్ళను దాకుచు వ్రేలుచుండినన్
దమక మొకింత లేక నుచి । తస్థితి నేలిక నుద్ధరింపు చి
త్తమతురగంబు దాని నుతి । దామర చూతియు జేయనొప్పునే. 81

మాలిని. పరిహృతరిపు గర్వా । ప్రాప్తగర్వాప హార్వా
భరణ విపులసేనా । ప్రఖ్య నాఖ్యాభిరామా
పరిచిత న్నపవిద్యా । ప్రస్ఫురద్గద్య పద్యా
చరణ పతిత భూపా । చాళుకీవంశ దీపా.

గద్యము. ....

భైరవాచార్యపుత్త్ర మనుమంచిభట్టు ప్రణీత
మైన హయలక్షణవిలాసంబునందలి
ప్రథమాంకురము.

శ్రీరస్తు.

అశ్వలక్షణసారము.

ద్వితీయాంకురము.

శ్రీరమణీ సేవాస్పద
పారీణ వివేకపటిమ। పావనమూర్తీ
సారాచారవదాన్య
ఝ్నరుహ విద్యావిహార। కంపకుమారా. 1

లక్ష్మీదేవిని సేవించునటువంటి వివేకములుగలవాడు పావనమైన వాడా...కృతిపతియైన కంపకుమారుని కన్వయము,

క. తురగస్తుతి పద్యారస
ధరవిశ్రుతగతుల రీతి। దగజెప్పెదనా
దరభరితహృదయ పద్మను
కరమరుదు గజనికి దొడవు। గా జేయు మొగిన్. 2

క. వరలక్షణ నామంబులు
పరిపాటిగ జెప్పుచోట। పలికిన రీతుల్
పరికించి కరుణసేయుడు
సరసగుణోదారు లయిన। సత్కవులెల్లన్. 3

శుభలక్షణముల నామములను అవియుండుస్థానములను బాగుగా పరిశీలించి ఒప్పులు పరిగ్రహించి తప్పులు మన్నింపుడు. ఈపద్యము గ్రంథారంభములోనిదై యుండవచ్చును.

క. ప్రకటంబుగ నావృత్తము
ముకుళము వత్సావలీఢ । మూర్మయు పాదు
ర్ధకమును శుక్తిశత పదియు
నగసుళ్లీ క్రియ నెనిమిది । యేతద్రూపంబుల్. 4

ఆవృత్తము- ముకుళము- వత్సము - అవలీఢము మూర్మము పాదుకార్ధము- శుక్తి, శతపదియును ఎనిమిదివిధంబులుగ నుండును.

సీ. ఆవర్తమ మరాప । గావర్తమున కెన
పాదుక పాదందు । పాయగోమ్మ
ముకులంబు మల్లికా । ముకులంబు సైదోడు
శతపాది జర్రికి । సరిగడంబు
చిప్పకు శుక్తినె । చ్చలి పాదుకార్ధంబు
తునిసిన భాగంబు । తోడుదోడు
మూడ నాకువ్వునకు । దానయు వల్మికంబు
మూకకుమంచున । మూహామరయు
నిట్టిసుళ్ళ ప్రమాణంబు । లేర్పరింతు
పూర్వశాస్త్ర క్రమంబున । బొల్పు మిగుల
అహితహృద్భల్లరాయసా । హత్తిమల్ల
మహిత విభవేంద్ర కంపకు । మారచెంద్ర. 5

ఆవర్తమనుసుడి గంగలోనిసుడి, ముకుళము మల్లెమొగ్గ శతపాది- జెర్రిశుక్తి- ముత్యపుచిప్ప, పాదుకార్ధ- విరిగినపాదంబు, వల్మీకము- పుట్టమూక- మంబుసమూహావలెయుండును.

వ......................తత్ప్రమాణంబులు సుళ్ళయొక్క పరిమా
ణంబుల జెప్పుచున్నాడు.

సీ. అంగుళత్రయమున । నవలీఫలము నిల్చు
రెండంగుళంబుల । నుండుశక్తి
చతురంగుళంబుల । శతపాది పరివాటి
పాటించు నంతన । పాదుకయును
ముకుళంబు నుడియును । మోబునంగుళ చతు
ర్భాగంబునందు త్రి । భాగమునను
పాదుకార్ధము హీన । పాదాంగుళంబున
మూకమష్టాంగుళ । మునదనర్చు
నిట్లు చెప్పిన వాటిని । నెల్ల సుళ్లు
నిలిచెనేనియు దనుతమ । ఫలము నిచ్చు
నట్లు కాకుండ నందల్ప । మధికమైన
చండభుజబల మీానర । గండకంఠ. 7

వ. ఇట్లు వివరించిన తొమ్మిది తెరంగుల సుళ్ళలోపల శుభాశుభవ ర్తంబులు పరికింపు నెపనావర్తంబులు ముకుళంబులు శుక్తులు శు భంబులు ప్రధానంబులై యుండు తదావర్తంబులు నామంబులకు గొన్ని శుభంబులు గొన్ని యశుభంబులు నన రెండు తెరంగులై యుండు నవిధృవావర్తంబులు పదియును పదినెలం బాయకుండు నాగంతుకంబులయిన శుభాశుభవర్తంబులు నూటపదమూటిలోన ముప్పదియేను శుభంబులును డెబ్బది యాఱు యశుభంబులును ననబరగు చుండు తత్ఫలంబులు తన్నివాసంబులు ధృవంబుల కధిదేవ తలచు గ్రమంబున వివరించెదను. 8

పైనవివరింపబడిన తొమ్మిది విధంబులైన సుళ్లలోనుశుభా శుభములను గనుగొనునప్పుడు ఆవర్తము ముకుళము శుక్తిశుభ

ప్రదాయకములై యుండును. ఆవర్తములలో శుభాశుభము ల కలిగి రెండు తెరంగులైన యావర్తంబులయ్యెను.

క. ఉరమున శిరమున రంధ్రో
పరంధ్రముల రెండు ప్రస్థానములో
నుత్తరమున నొకటొకటిగ
వరవాజుల పయిని దశ పదిధృవులయ్యెన్. 9

గుర్రమునకు 10 ధృవులుండవలసినస్థానములు. చూడు ప్రథమాశ్వాసమున 11 వ పద్యము, మరల నిచ్చట నేల చెప్పబడియెనో తెలియదు.

గుర్రముయొక్క తొలంకులందును, శిరముమీదను నుదుటను వక్షమునందును.

అధిదేవతలు.

మ. వరగంవాజి తొలుంకులం శిరముపై ఫాలప్రదేశంబునన్
వరుసన్ వక్షముపై జనించిన సుడుల్ వర్ణ్యంబులో సుళ్లకున్
నరనారాయణ యక్షరాక్షసధృవుల్ నక్షత్రనాథాఖ్యులు
న్నరతాప్తుండును మందగంధ వాహుడున్ నాసత్యులుం దేవతల్. 10

గీ. మొండిమస్తక హీనమై యుండు వాజి
జతలకు జెడ్డయది కడు ముట్టదగదు
మున్నతానున్న నెలవున నున్నహరుల
మన్నిగొనికాని నిలువనీ దెన్నిగతుల. 11

చిన్నతల గలిగియుండి సుళ్ళు లేక మొండిదైనట్టి హయమును ముట్టుటకైనను తగదు. అది శాలలోనున్న యితరగుఱ్ఱములకు గూడ హానిచేయును.

క. నెలవులముప్పదియునుగల
తురగంబున్బ్రతుకు పెద్ద కాలముశుభమై

నిలువనుతెడ వేశుభములు
వెలయుక యునిగొన్నిధృవులు । వెలిత్రైయున్నన్. 12

ముప్పదినుళ్ళకు తక్కువయైయున్న గుర్రము ఎక్కువకాలము బ్రతుకనోపదు.

క. నెలవ్నులువిడిచివదనులో
పలనొక్కటి విడువబడిన । పరిపాటియెయిన్
నెలువక్కతక్కినధ్రువములు
గలతురగము బ్రతుకువాడు । గట్టగననునే. 13

ధృవు లుండవలసిన స్థలములలో నున్నయెడల నాగుర్రమును బ్రతుకదలచువాడు కట్టదగదు.

క. హీనావర్తంబులు ఫల
హీనములుగా జేయుకొలది । నెక్కువయైనం
హానినిచెవ్వగ నోపును
గాసం ధృవులకొలది నిలుపగావలె వారికిన్. 14

ఆవర్తంబులను సుళ్ళు లేని తురగము ఫలహీనములజాలదు. ఎక్కువయైన నావర్తంబులు గల తురగముగూడ తీరనివ్యధనొసగును. గాన కొలదిగా ధృవులుగలిగి వారిని నిలుపవలయును.

క. నడుము దెగి రెండుదెగవై
పొడమినధ్రువుగలుగువాజి । బోదోలకనే
నడుముతెగి చెక్కు నాతని
ఒడలునదల పొత్తకూడి । యుండదు తెడవై. 15

నుడినడుమున తెగి రెండు చేయబడిన తురగమును సాహసించి యెక్కువాడు చిరకాలము జీవింపడు.

క. నెలవుల నిలుపక దాపలి
వలపలిదెసకు దొలగియున్న । వలపలినుడి దా

వలిదెసకుజనిన హారిభూ
స్థలినిజభూవిభుని రాజ్యవిత్త॥ చలనలుసేయున్. 16

కుడివైపున నుండవలసిన సుడి యెడమవైపునను ఎడమవైపుననుండవలసిన సుడి కుడివైపుననుయున్న తురంగము యజమానుని ధనహీనునిజేయును.

శుభావర్తంబులు.

క. నెలవులనుదట బాహులతో
కలనొస కంఠతలల॥ కేశాంతములన్
గూబలపై సరసత
గల సుళ్ళుశుభములిచ్చు॥ కంపనృపాలా. 17

శుభావర్తలక్షణంబుల దెల్పుచున్నాడు.

నెలవులందును నుదుటలందును బాహువులందును నొసటలందును కంఠతలమందును కేశాంతమందును చెవుగూబలయందును సుళ్ళుగల తురగము శుభములనొసగును.

సీ. తలవుల కేశాంత॥ముల రెండురెండట్లు
కొలకుల పదల పీనులమొదళ్ళ
మూడునాలుగురెండు॥ మూడుతై నెలవుల
నాల్గింటసుళ్లున్న॥ గల్గునొసల
అదిమూడువాల్గునె॥ పదమూడుచోట్లను
పండ్రెండు సుళ్ళలో॥ భాగములను
కరయుగంబునరెండు॥ గడలనివాడ
వస్తువములమూడు॥ వరుసనిట్లు
నెలవు లిరువదిన్ని॥ బెటవారనిలిచిన
సుళ్లుముప్పదియేడు॥ శుభతరములు

తత్ఫలంబులెల్ల । తర్వాత వివరింతు
కంపరాజ భూని । లింపరాజ. 18

సెలవులయందును కేశాంతములయందును సీకులయొక్క మొదళ్ళను.

క. చక్కఁగ సెలవులరెంటన్
జక్కనిరోమజములున్న । సైంధవరత్నం
బెక్కిన రౌతుకులంబున
నెక్కాలమునిచ్చుచుండు । నిష్టార్థంబుల్. 19

సెలవులయందు రెండురోమజములు (సుళ్లు) గలిగినటువంటి తురంగమును ఎక్కినరౌతునకు సర్వకాల సర్వావస్థలయందును యిష్టార్థముల నిచ్చుచుండును.

క. శుక్తులు కేశాంతములను
వ్యక్తములై రెండుగల్గు । వాహము నెక్కన్
యుక్తిగలవాడు విజయా
సక్తుండౌ పుత్రపౌత్ర । సంపదగలుగున్. 20

కేశాంతములందు సుళ్లుగలిగిన గుర్రము నెక్కినవాడు విజయుండై పుత్రపౌత్ర సంపదలతో తులతూగుచుండెను.

గీ. హాయము రంధ్రోపరంధ్ర పర్యంతభూమి
గానవచ్చిన సుళ్లమే । ఖలములంచు
అట్టిమేఖలి నెక్కిన । యధిపుడెపుడు
మణివిభూషణ సౌభాగ్య । మహిమదనరు. 21

క. విలుతుర తురంగవేదులు
వెలయఁగ జెవిగూబలందు । వృషభావర్తాం
బులుగల్గుతురగ రత్నము
విలసన్మణి కుండలాది । విభవములిచ్చున్. 22

చెవి గూబలయందున్న సుళికి వృషభావర్తం బనంబడును. వృషభావర్తంబుగల తురంగమును హయలక్షణ శాస్త్రసంపన్నులు అధిక విభవంబుల నిచ్చునని త్వరితముగ విలుతురు. (కొందురు).

సీ. నలుమూలలనుండు ౹ నాల్గురోమజములు
చాతురంతికమను ౹ సంజ్ఞఁ బరఁగి
ముమ్మూలలందుండు ౹ మూఁడు రోమజములు
త్రేతాగ్ని నాఁగ వి ౹ ఖ్యాతిఁ బరఁగి
మొగిదంతిరైయుండు ౹ మూఁడు రోమజములు
నిశ్రేణికాఖ్యనై ౹ నివ్వటిల్లు
సంగడియై రోమ ౹ జములు రెండుండును
యమళమనామధే ౹ యంబుమించి
హయము ఘోటకంబు మీఁదని ౹ యాకృతులను
దానకంబుల నాల్గింట ౹ దవరిమించి
సుళ్లు పండ్రెండు ఫలమును ౹ సొరిది పలుకుము
రాజదేవేంద్ర యోభళ ౹ రాజకంప. 23

నాలుగుమూలలను నాలుగు సుళ్ళుండిన యెడల నశ్వాని చాతురంతికమందురు. త్రికోణాకారముగ మూడుమూలల సుళ్లుండిన త్రేతాగ్ని యందురు. దొంతిని విధంబున మూడుసుళ్లుండిన నిశ్రేణిక యనంబరగును. రెండుసుళ్లు సమీపంబుననుండ యమళమందురు. ఈసుళ్ళన్నియు నొసటనుండవలయును వీనిఫలముల జెప్పుచున్నాను

క. నెన్నొసలజాతురంతిక
మున్నతురంగంబునుత్తమ ౹ హరోత్సవకరమై
సన్నుత ధరణీ రాజ్యస
మున్నత సౌఖ్యంబు లిచ్చు ౹ నోభళకంపా !

నెన్నొసలుమీఁద చాతురంతికమను సుడియున్న తురగమును నృపాలాగ్నవకరమైన ధరణీరాజ్యసుఖంబుల నిచ్చునని పలుతురు.

క. విశ్రోణిక ఫాలంబున
విశ్రుతముగ ఘోటకంబు । విశ్వములోనన్
ఆశ్రితఖిలసత్పరరంభో
గశ్రీయువిభవమిచ్చు । గంపమహీశా. 25

విశ్రోణికయను నామధేయముగలసుళ్ళు ఫాలభాగముపైనేయ శ్వమునకుండునో అది విభవైశ్వర్యముల నొసగును

మ. కదిలంబారగ సుళ్ళువాలుగ నురోభాగంబున౯ దక్కలం
గఁ ఖేయంగాదగు రోచమానము సుడుల్ । స్థానముం డెనా
నది శ్రీవత్సకి నామధేయమగు వాజియశ్వంబు చేకూర్చు న
న్మదలక్ష్మీరశ్రయభోగభాగ్యవిలసద్వాత్సల్యపరితాపోన్నతుల్. 26

ఉ. నాల్గుగురోమజాలముల । నాలుగు మూలల పేరురంబుపై
వాలిచియున్న తేజపరిమ । దంబున నెక్కెడి మానవేశ్వరుం
జాలము లోన శత్రునిచయంబునణంచి తదీయ ల
క్ష్మీలలనా విశేషసుడి । కేలిగనుణ్ మహికంపభూవరా. 27

గీ. పోలినురము మీఁద । సుక్తులు మూడుండు
సైంధవంబు సర్వ । సౌఖ్యదంబు
దానినెక్కి శత్రు । సేనల జెండాడి
విభుడు మగుడిదివ్య । విభవుడగును. 28

ఉరముమీఁదను మూడుసుళ్లుగల తురగము సర్వసౌఖ్యములను ఇచ్చును. అట్టి తురగము నెక్కినవాడు శత్రుసేనల చెండాడి అధిక విభవముకలవాడగును.

క. అంగద నామము గ్రంతు
రంగము బాహుల్ల సుళ్లు । పరిఖ్యాతముగా

రంగ నవరత్నవిభవా
సంగతమొగి నిల్పుసర్వ। సంపదలొసగున్. 29

అంగదనామము గలిగినటువంటి తురంగమునకు బాహువులందు సుళ్లున్నయెడల నానావిధరత్న భూషణములను సర్వసంపదలొసగును.

క. దేవమణి దేవమణియును
మానవుని గళంబుజేరి। మహినుండుట నా
ద్దేవమణి గల్గుతురగము
దేవేంద్ర శ్రీయొసంగు। కృతిగరిం నృపా.

సీ. ప్రాసాద తోరణ। వరత్రిశి............
సరసిజ వేదికా। స్వస్తికములు
త్రితాగ్ని యమళని। శ్రేణికా శ్రీవృక్ష
చాతురంతికగదా। చక్రములును
కలశాంగలశుక్తి। ఖడ్గారఖండేందు
వజ్రయూపాంకుశ। కల్పకములు
అశ్వత్థవర్ణ స్వార్ణాష్ట పదాంబుజ
పాంచజన్యంబుల। పగిదినుండు
ధృవులురమున పైనుండె నొసలిపై। నొండెగల్గు
తురగరత్నంబు నెక్కిన। నరవరేణ్యు
డరులనిర్జించి తద్రాజ్య। మనుభవించు
రాజకులదీప యాభళ। రాజకంప. 30

సీ. కటికంఠ నాసికా। పుటగండకరమూల
జానుమాన్యాహను। స్కంధములను
ఆలీఢ సృక్కిండపాలాశ్రు తాండవ
కుక్షివాలస్థూల। క్రోడములను

భూరిమధ్య కర్ణాగ్రి ॥ ములరెండు శ్రేంకుగా
కోరిదఘోణాసన ॥ పోరిధములను
కాకసగణ్ణనాభి ॥ కకుదుత్తరోష్ఠపు
వ్రాతనాభి గాదంబు ॥ లొకటయొకటి
కుష్ఠికముల గళల ॥ గూర్చుల జంఘుల
నాగ్రుకాళ్ళసుళ్ళు.............సుళ్ళు .
యెంగిపిపానమెగువ ॥ మూగి డెబ్బదియారు
గాని హయమునకు ॥ మేనకంప. 32

క. చిత్తము సుడియడరాచును
విత్తులసుడి పుటిహారము ॥ వీపునసుడిదా
వ్రాత్తము నకు సరిహారికని
కుత్తుకసుడియున్న హయము॥ గొనరాచార్యుల్. 33

బీజములపై సుడియున్న తురగమును ఎక్కినరాతునకు పులి నాశనమగును. కుత్తుకమీాద సుడియున్నను ఆతురగము గొనుటకు తురంగశాస్త్రజ్ఞులు సమ్మతింపరు.

చ. కటమున శంఖదేశముల ॥ కన్నులకొలుకుల పోరిథగండ్రిహ్రా
త్పుటములకకుమూలముల ॥ పుచ్ఛగుదంబుల క్రిందట్లన్ కను
త్తటములకొక నాసనపదంబుల జంఘులజానుసంధులన్
బటనగుసుళ్లు వింశతియు ॥ పైనసుయారుమహాగ్రిదోషకుల్.

35. గ్రింథపాతమువలన యీపద్యము నశించినది. అక్షరములు స్ఫుటముగ కాన్పించుటలేదు. అచ్చుపుస్తకమందున్న పద్యమున తప్పులు మెండుగ గానంబడియెను. అందుచే విడువబడెను.

ఉ. కాకసమందు రోమజము ॥ గల్గినవాజియు రాతువాజిగా
నూకికళేబరంబు మరి ॥ నూల్కొనియుండగ జేరియుగ్రిపుం

గాకులు గ్రద్దలు గరచి । కండలు గుండెలు చీకిబీకిపే
రాకలి తీర్చ దబ్బి సభయు ♦ దారవనుబ్ధిశ తెల్లనిండగన్. 36

చ. హారికకుదంబు పైసుడి మహాదురితంబుగ సర్వశాఖ్యా సం
హారమొనర్చు పట్టిసుడి । యశ్వముగట్టిన నింట పుట్టినన్
సురంత విప్రమిత్రులకు । జూడక ముట్టక యిన్వనొప్పు తే
కరికిప్రదేశ సంజ్ఞమున । కష్టదాహరగ తాలెపొప్పుగన్. 37

గుర్రములకు మూపుర ముండవలసిన స్థలమున సుడియున్న మొదల నయమ్ము మహాదురితములు గలిగించును. కావున అట్టి సుడి గల తురగము మొదల కంటిదానిని చూడక విప్రులకీయవలెను. లేదా శత్రురాజులకు దోలవలెను.

క. కపోతావర్త తురంగము
సమరంబులు గెల్చు । నధిపతికైనన్
నాశ్వణుల వానల
నటనముగ దట్టపు । నాభశాదిపకంపా. 3

కపోతావర్తము సుడిగల తురంగము అధిపతికి నష్టము కలిగించును.

కం. ఎదనొప్ప నంప వానల
గదియుచు గురియించునను చు । ఘను లెవ్వరుం
గదిసి కనువిచ్చి చూడరు
హృదయావర్తంబు వాజి । నెక్కుండగు నే. 39

హృదయావర్తము సుడిగల తురగము నెక్కినచో శరపరంపరలజిక్కి ఓటమి జెందుదుమని జనులెవ్వరద్దానిని జూడరు.

ఉ. జానువునందు సుళ్లుగల । సైంధవముర్క బ్రాడి నెక్కువాడు తో
కానల దగ్ధదేహుడగు । కాంక్షణచే యుదికాలనుండినన్

మానకచోరవైరినృప । మార్గణరోగవిషాగ్నులందా
ధీనునిజేసి రాజ్యసుఖ । హీనునిజేయుట తథ్యమెక్కిన్. 40

మోకాళ్లను సుళ్ళుగల తురగము నెక్కినవాఁడు శోకదవానలమందు జిక్కియుండును. అట్టిగుఱ్ఱము ఎవనిశాలయందుండునో యాతఁడు దొంగలచేతను శత్రురాజులచేతను రోగాదులచేతను పీడింపబడి రాజ్యసుఖదూరుఁడగును.

క. వెన్నున సుడిగలతురగము
కన్నంతనె విడకయెక్క । నడగుట యెల్లన్
మున్నగాని బ్రహ్మరాక్షసు
డున్న మహీజంబు నెక్క । నుబ్బుటతెలఁగన్. 41

వెన్నుపై సుడిగల తురగమును చూచినంతనే విడిచిపెట్టక ఎక్కుటచూడఁగా బ్రహ్మరాక్షసుఁడు నివసించియున్న మహీజమును ఎక్కుటవంటిది.

చ. హరికకుదప్రదేశముల । నశ్వముఁ రోమములన్ [illegible] జివెన్నునన్
తురగముజానుదేశముల । దోచినసుళ్లు మహోగ్రదోషవి
స్ఫురణనుదాని.........జూచి జలంబుల గ్రుంకి [illegible] భూ
సురులకు దానమిచ్చుకరి । శుద్ధుఁడుగావలె [illegible] భూవరా. 42

క. బటువై యావర్తంబులు
